# పట్నాయుని పల్లి

★ మోదుకూరి తరిణయ్యశర్మ ★

వగర్చుకుంటూ రాంసింగు గ్రామచావడిలోకి రావడంతోటే గ్రామస్థులందరూ ప్రశ్నార్థకంగా అతనివైపు చూచారు.

అందరి నోటంట అదే ప్రశ్న—

"రాంపురం విశేషాలేమిటీ" అని.

"దాహం" అన్నాడు రాంసింగు చతికిల పడుతూ.

వెంటనే గ్లాసుడు చిక్కటి మజ్జిగ నిచ్చారు. గటగట గుటుక్కుమని గ్లాసు ఖాళీచేసి గబుక్కున తేన్చి అన్నాడు:

"చూశారా రాంపురంలో స్కూలు పెట్టారు. ఎవరో పట్నాయుణ్ణి తీసుకొచ్చి బడిపంతులుగా పెట్టారు. పుంజీడి గడపలు లేవు వారికో బడి—"

"అరే—400 గడప గల మన రాంపురంలో లేకపోవడమేం?" అన్నారు పెద్దలంతా—

"మీకెందుకా చిన్నతనం-మన బుగత కొడుకు మూర్తిని తీసుకొచ్చి మూడో నాటికి మనం కూడా స్కూలు పెడదాం" అన్నాడు రామినాయుడు గ్రామపెద్ద.

అందరూ ముక్తకంఠంతో తమ ఆమోదాన్ని తెలియజేసారు.

... ... ...

పట్నంనుంచి మూర్తిగార్ని తీసుకొచ్చాడు రామినాయుడు. ఎప్పటికైనా గ్రామోద్ధారకుడుగా తన పేరు బయటకు రాకపోతుందా—అనో—ఏ పనీ లేకపోతే బడిపంతులు పనే అనో మూర్తి ఒప్పుకొన్నాడు. సన్నగా పొడుగ్గా యుండి ఎప్పుడూ రంగస్థలంమీద మాట్లాడిన పద్ధతిలో యుండిన మూర్తి గ్రామస్థుల దయకు పాత్రుడయాడు. శుభముహూర్తే శుభవాసరే స్కూలును ప్రారంభం చేసారు. "రాంపురం ప్రజా పాఠశాల" అని ఎఱ్ఱ నీలి తెల్ల రంగులలో వ్రాసి గ్రామీణులను గాభరా చేసాడు "హిందీ తెలుగు ఇంగ్లీషులను పిల్లకాయలకు చెప్పి 6 ఏళ్లలో వార్ని పండితులుగా చేసి రాంపురం ఆదర్శ గ్రామంగా చేస్తానని" ఉద్ఘాటించాడు. సభాధ్యక్షుడు రామినాయుడు వందనాలతో సభ ముగించారు.

... ... ...

వైరమ్మ పండుగలకు రాంపురంవారు భాగవతం ఆడించారు. దానికి రాంపురంవారు వచ్చారు ఆహ్వానంమీద. ఇల్లా పాలూ లాగ యిద్దరు కలిసినపుడు చిన్న మాట వచ్చింది.

"మూర్తి ఢిల్లీలో కొట్టికొట్టి 8వ తరగతి పాసయినాడని—తురకం తప్ప హిందీ రాద"ను మాట పట్నాయుడు అన్నాడట.

అయితే మూర్తి ఊరుకొన్నాడా "కిల్లీకొట్టు మీద పద్దులు వ్రాసుకొంటూ ఇంగిలీషు చదవని పట్నాయుడి మాటకేంటి—ఏనుగు వెంట ఎన్ని ఊరకుక్కలు అరవవ్" అన్నాడు. పంతుళ్ళిద్దరూ దెబ్బలాడుకోపోయినా గ్రామస్థుల కిద్దరకు తేలని సంశయం వుండిపోయింది—"ఎవరు పండితులు?" అని. పరాయి గ్రామంనుంచి పరీక్షకుణ్ణి పిలవడం పరువుతక్కువ కాబట్టి పంతుళ్ళిద్దర్నీ తమలో తామే పరీక్ష చేసుకోనీయమనడం మంచిదని తీర్మానించారు. ఇష్టంఉన్నా లేకపోయినా పంతుళ్లంగీకరించారు.

... ... ...

రెండు గ్రామాలకు మధ్యనున్న పెద్ద మఱ్ఱిచెట్టు కింద రెండు ముఠాలుగా వున్నారు. మంగళ వాద్యాలు పూలమాలలు రెండు గ్రామాలవారు

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు_1

★

[ప్రచురణ : ప్రతిశనిఆదివారం]

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే టప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటేజవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరు "మేనేజరు, ఆనందవాణీ ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అనివ్రాయవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు.

తమతో తీసుకువచ్చారు. చరిత్రప్రసిద్ధమైన బొబ్బిలి విజయనగరాల కోడిపందాలలాగ యున్నదా విచిత్ర సమావేశం. ఎవరు ఎవర్ని ముందడగడం అన్న విషయం రూపొయిని ఎగ కేసి కనుక్కున్నారు. రాంపురం గెల్చింది. పట్నాయుడే ముందర మూర్తినడిగాడు ధాటీగా—

"కిస్" అంటే ఏమిటీ అని.

"ముద్దు" అని మూర్తి ముద్దు ముద్దుగా చెప్పి అన్నాడు :

"నే నడగబోయేది విన్నకే, జాగ్రత్తగా విని ఆలోచించి చెప్పాలి" అని :

"ఐ డోంటు నో" అంటే? అన్నాడు మూర్తి.

"నాకు తెలియదు" అని పట్నాయుడన్నాడు. మూర్తి అడిగినదానికి అదే అర్థమనుకోక దానికి అర్థంకాక పట్నాయుడు నాకు తెలియదు అంటున్నాడనుకుని రాంపురం ప్రజలు పూలమాలలతో మూర్తిని భుజంమీద నెక్కించుకొని మంగళవాద్యాలతో తమ గ్రామంవైపు బయలు దేరారు.

పట్నాయుడు గాభరాగా చూసి "మారులు" అని నిట్టూర్చాడు. వెంటనే రాంపురంవారు తెలివితక్కువ విద్యావిహీనుడై తమ గ్రామానికి పేరు చెడగొట్టిన పట్నాయుడికి ఉద్వాసన చెప్పి తమ పిల్లలను మూర్తిస్కూలుకు పంప నారంభించారు.

---

## 'విశ్వదాభిరామ....'

• కాళీపట్నం •

బ్రతుకుతెరవు లేని బండరాముల్లంత
అయ్యవారు లగుదు రయ్య నేడు
పొల్లు విత్తుజేయ పుట్టు మొక్కెట్టుండు!
విశ్వదాభిరామ వినుర వేమ.

అజ్ఞులగుట బాలు రవకతవకలు చేయ
జాలిమాలి వారి చావగొడుదు
రయ్యవార్ల బ్రతుకు లందునే యిట్లుండె
విశ్వదాభిరామ వినుర వేమ.

ఆది రక్త మిచ్చి మైదేండ్లు పెంచేడి
తల్లి దాస్యభావ తగని పిటికి
సంతదెట్లు శౌర్య స్థయిర్యవంతంబగు
విశ్వదాభిరామ వినుర వేమ.